ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ :02-10.2025 సమయం : 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రబీ సీజన్ లో ప్రధాన పంటలకు కనీస మద్దతు ధరను పెంచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
2. మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఈ రోజు దేశ ప్రజలందరూ ఘనంగా నివాళులర్పిస్తున్నారు.
3. దేశవ్యాప్తంగా ఈరోజు విజయదశమి పండుగను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి శుభాకాంక్షలు తెలిపారు.
4. అహ్మదాబాద్‌లో భారత్, వెస్టిండిస్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్ లో వెస్టిండీస్ భోజన విరామ సమయానికి 5 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది.

---------------------

**CABINET**

2026-27 రబీ సీజన్ లో అన్ని ప్రధాన పంటలకు కనీస మద్దతు ధర పెంచే ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కుసుమ పువ్వుకు అత్యధికంగా క్వింటాలుకు 600 రూపాయలు, పప్పు ధాన్యాలు క్వింటాలుకు 300 రూపాయలు పెంచారు. ఆవాలు క్వింటాలుకు 250 రూపాయలు, పప్పుధాన్యాలు క్వింటాలుకు 225 రూపాయలు, బార్లీ క్వింటాలుకు 170 రూపాయలు, గోధుమలు క్వింటాలుకు 160 రూపాయలు పెంచారు. క్యాబినెట్ సమావేశం అనంతరం సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో

మాట్లాడుతూ... సవరించిన MSPలు రైతులకు లాభదాయకమైన రాబడిని అందిస్తాయని అన్నారు.

**S/B ASHWINI VAISHNAV**

**NSD**

----------------------

**REV DAY PM VP- RAJGHAT**

మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఈరోజు దేశ ప్రజలందరూ ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తున్నారు. కొత్త ఢిల్లీ రాజ్‌ఘాట్‌లోని బాపూజీ సమాధి వద్ద సర్వ ధర్మ ప్రార్థన సభ నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఈ ఉదయం రాజ్‌ఘాట్‌లో మహాత్మా గాంధీకి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు.

**NSD**

----------------------

**PREZ GANDHI JAYANTI**

గాంధీజీ శాంతి, సహనం, సత్యం అనే ఆదర్శాలు మానవాళికి స్ఫూర్తిదాయకమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. అంటరానితనం, నిరక్షరాస్యత, ఇతర సామాజిక దురాచారాలను నిర్మూలించేందుకు గాంధీజీ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గాంధీ జయంతి అంటే మానవ చరిత్ర గమనాన్ని మార్చిన అసాధారణ జీవితానికి నివాళులర్పించడమేనని ప్రదానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**NSD**

----------------------

**GANDHI JAYANTI-WORLDWIDE**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత మిషన్లు మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఆయన సార్వత్రిక శాంతి, అహింస సందేశాన్ని గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించాయి. గాంధీ జయంతి అంటే శాంతి, నైతిక జీవన తత్వాన్ని గౌరవించడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఆయన సందేశాన్ని వ్యాప్తి చేసేందుకు అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా

జరుపుకుంటారు.

న్యూజిలాండ్‌లో  భారత హైకమిషన్ గాంధీ జయంతిని జరుపుకుంది. అతిథులు గాంధీ జీవితం బోధనల ప్రభావం నేటి ప్రపంచంలో వాటి ఔచిత్యం గురించి మాట్లాడారు.

జపాన్‌లో, ఛార్జ్ డి'అఫైర్స్ ఆర్. మధు సూదన్ సహా  ప్రవాస బారతీయులు ఎడోగావాలోని గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు.

నేపాల్‌లోని భారత రాయబారి నవీన్ శ్రీవాస్తవ రాయబార కార్యాలయంలోని పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు, 'స్వచ్ఛత హి సేవ 2025' చొరవకు వారి అంకితభావం సహకారాన్ని ప్రశంసించారు.

**NSD**

-----------------------

**PM-SHASTRI JI**

భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 121వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఈరోజు ఘనంగా నివాళులర్పించారు. లాల్ బహదూర్ శాస్త్రి అసాధారణ రాజనీతిజ్ఞుడని, విపత్తు సమయాల్లో కూడా ఆయన చిత్తశుద్ధి, వినయం, దృఢ సంకల్పం దేశాన్ని పటిష్టం చేశాయని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. మార్గదర్శకమైన నాయకత్వం, బలం, నిర్ణయాత్మక చర్యలకు లాల్ బహదూర్ శాస్త్రి ప్రతిరూపంగా నిలిచారని కూడా నరేంద్ర మోదీ అన్నారు. జై జవాన్, జై కిసాన్ నినాదం ప్రజలలో దేశభక్తిని రగిలించిందని, పటిష్టమైన, స్వయం సమృద్ధి గల దేశాన్ని నిర్మించేందుకు ప్రేరేపిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**DUSSEHRA**

దేశవ్యాప్తంగా ఈరోజు విజయదశమి పండుగను జరుపుకుంటున్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తూ రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటలో మాధవ్ దాస్ పార్క్ లో జరిగే దసరా వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతారు. దేశ రాజధానిలో ఐపీ ఎక్స్

టెన్షన్ రామ్‌లీలా కమిటీ నిర్వహించే దసరా వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారు. అనంతరం తూర్పు ఢిల్లీలోని పట్పర్‌గంజ్ ప్రాంతంలో సాయంత్రం 6 గంటల నిర్వహించే సాంప్రదాయ రావణ దహన వేడుకలో ప్రధానమంత్రి పాల్గొంటారు.

**NSD**

----------------------

**PREZ-VIJAYADASHAMI**

విజయదశమి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని, సత్యం, న్యాయ మార్గంలో నడిచేందుకు ప్రజలను ప్రేరేపిస్తుందని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో రావణ దహనం, దుర్గా పూజగా జరుపుకునే ఈ పండుగ జాతీయ విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు.

**NSD**

----------------------

**PM – VIJAYDASHMI**

విజయ దశమిని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మం పై ధర్మం సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీక అని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ధైర్యం, జ్ఞానం, భక్తి ప్రజలను ముందుకు నడిపించాలని ప్రధానమంత్రి ఆకాక్షించారు.

**NSD**

----------------------

**VAISHNAW - NIELIT**

కేంద్ర ఎలక్ట్రానిక్స్ , సాంకేతిక పరిజ్ఞాన శాఖా మంత్రి  అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజిటల్ యూనివర్సిటీ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభిస్తారు. మెరుగైన,నాణ్యత  గల డిజిటల్ విద్యను అందించే ఉద్దేశంతో ఈ ప్లాట్ఫామ్ ను రూపొందించారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్, బీహార్‌లోని ముజఫర్‌పూర్, ఒడిశాలోని బాలాసోర్, ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, మిజోరాంలోని లుంగ్లీ ,డామన్‌లలో ఐదు కొత్త NIELIT కేంద్రాలను కూడా వర్చువల్‌గా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ

పనితీరు కనబరిచిన విద్యార్థులను సత్కరిస్తారు. అనంతరం విద్య డిజిటలైజేషన్‌లో కృత్రిమ మీద AI పాత్రపై ప్యానెల్ చర్చ ఉంటుందని ఎలక్ట్రానిక్స్, ఐటి మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ కార్యక్రమంలో ఉపాధి అధారిత విద్య బోధనను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రముఖ పరిశ్రమ భాగస్వాములతో అవగాహన ఒప్పందం కూడా సంతకం చేసే అవకాశం ఉంది.

**NSD**

-----------------------

**IMD - WEATHER**

ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో అస్సాం, మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొంటాయని తెలిపింది. రాబోయే రెండు, మూడు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్, బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, సౌరాష్ట్ర, కచ్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, విదర్భలలో వచ్చే మూడు రోజుల్లో ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**REV TEST SERIES - IND VS WI**

అహ్మదాబాద్‌లో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్ లో వెస్టిండీస్ జట్టు భోజన విరామ సమయానికి 5 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. అంతకుముందు, వెస్టిండీస్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కాగా భారత్, వెస్టిండిస్ మధ్య సిరీస్‌లోని రెండవ టెస్ట్ మ్యాచ్ ఈ నెల 10 నుండి ఢిల్లీలో జరుగుతుంది. రెండు నెలల క్రితం ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి టెస్ట్ సిరీస్‌ను భారత్ 2-2తో డ్రా చేసుకుంది.

**NSD**

-----------------------

**DAY PM- PANDIT CHANNULAL MISHRA**

శాస్త్రీయ గాయకుడు పండిట్ చన్నులాల్ మిశ్రా మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

సంతాపం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న చన్నులాల్ మిశ్రా, ఈ ఉదయం మీర్జాపూర్ లో కన్నుమూశారు. భారతీయ కళ, సంస్కృతిని సుసంపన్నం చేసేందుకు ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

----------------------

**PREZ- PANDIT CHANNULAL MISHRA**

శాస్త్రీయ గాయకుడు పండిట్ చన్నులాల్ మిశ్రా మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం భారతీయ సంగీతానికి తీరని లోటు అని రాష్ట్రపతి ముర్ము సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

----------------------

**SINGHAL DP-II 02.10.2025**

**GANDHI JAYANTI-WORLDWIDE**

Indian missions across the globe paid tributes to Mahatma Gandhi on his 156th birth anniversary today, celebrating his universal message of peace and non-violence. Gandhi Jayanti not only honours his philosophy of peace and ethical living but also serves as the International Day of Non-Violence, observed worldwide to spread his message.

In New Zealand, the Indian High Commission celebrated Gandhi Jayanti. Guests spoke about the impact of his life and teachings and their relevance in today's world. High Commissioner of India to New Zealand Neeta Bhushan welcomed guests, including prominent New Zealand public figures of Indian origin and Indian community leaders.

Additionally, in Japan, R. Madhu Sudan, Charge d'Affaires, along with Team India, Edogawa City officials, Indian diaspora, teachers and students paid floral tributes at the Gandhi Statue in Edogawa.

Meanwhile, celebrating the occasion, Indian Ambassador to Nepal Naveen Srivastava felicitated the embassy's sanitation workers, appreciating their dedication and contribution to the 'Swachhata Hi Seva 2025' initiative.

The University of Papua New Guinea in Port Moresby also celebrated Gandhi Jayanti. Indian High Commissioner Rajeev Kumar, University's Vice Chancellor Ian Findlay and the faculty of UPNG paid tributes to Mahatma Gandhi.

Furthermore, in Australia, on the occasion of Gandhi Jayanti, S. Janakiraman, Consul General of India in Sydney, paid floral tributes to Gandhi at his statue in Jubilee Park, Parramatta, Sydney.

**NEELAM/IANS/1158 HRS**

**SHUKLA DP-I 02.10.2025**

**REV. DAY PM VP- RAJGHAT**

The Nation is paying homage to the Father of the Nation Mahatma Gandhi on his 156th birth anniversary today. A series of functions are being organized across the country and by Indian Missions abroad. A Sarva Dharma Prarthana Sabha **was** held at Bapu's Samadhi, Rajghat in the National Capital. President Droupadi Murmu, Vice President C P Radhakrishnan, Prime Minister Narendra Modi, Lok Sabha Speaker Om Birla, Minister of Housing and Urban Affairs Manohar Lal paid floral tributes to Mahatma Gandhi at Rajghat this morning.

**<><>ARZOO/SHIVANG/0830**

**SINGHAL DP-II**
**02.10.2025**

**REV TEST SERIES - IND VS WI**

In Cricket, West Indies were **90 for the loss of 5 wickets at lunch** against India in the first test match being played in Ahmedabad. Earlier, West Indies won the toss and opted to bat.

The two-match Test series between hosts India marks the beginning of India's home season under new skipper Shubman Gill in red-ball cricket. India played their last Test series against England two months back and managed to draw the series. West Indies, on the other hand, are coming from a home series defeat to Australia.

The second Test match of the series between India and West Indies will be played in Delhi from 10th of October.

**NET/1139 hrs**

**SHUKLA DP-I 02.10.2025**
**DAY PM - CHHANNULAL MISHRA**

Prime Minister Narendra Modi has expressed his grief on the demise of the classical singer Pandit Chhannulal Mishra. **The singer died in Mirzapur early this morning at the age of 89. He was unwell for several months.** In a social media post, Mr Modi said that he remained dedicated throughout his life to the enrichment of Indian art and culture. Praising the classical singer the Prime Minister said that along with taking classical music to the masses, Pandit Channulal Mishra also made an invaluable contribution to establishing Indian tradition on the global stage. Expressing his thought, Mr Modi further said that it is his good fortune that he always received affection and blessings from the late singer. He stated that in the year 2014, Pandit Channulal Mishra was also his proposer from the Varanasi seat. He extended his condolences to the family and admirers of the late singer.

**ARZOO/SHIVANG/0835**

**SINGHAL DP-I 02.10.2025**

**PREZ- PANDIT CHANNULAL MISHRA**

President Droupadi Murmu expressed her grief at the demise of the classical singer Pandit Channulal Mishra. In a social media post, President Murmu said that his demise has caused an irreparable loss to Indian music. She added that this great luminary of the Banaras gharana imparted new dimensions to classical singing. Praising his achievements, the President noted that along with numerous honors, he was also adorned with the Padma Vibhushan.

**ARZOO/DIPENDRA/ 1002 HRS**

**SHUKLA DP-I 02.10.2025**
**PREZ - VIJAYA DASHAMI**

President Droupadi Murmu today extended her greetings to the citizens on the occasion of Vijayadashami. In a social media post, President Murmu said that the festival of Vijayadashami, symbolizes the victory of Dharma over Adharma, inspires everyone to follow the path of truth and justice. She further stated that this day is celebrated in various parts of the

country as Ravana Dahan and Durga Puja, reflecting the country's national values. Highlighting the teachings of this festival she said that it renounces negative tendencies like anger and ego, and embraces positive ones like courage and determination.

The president prayed that this festival may inspire everyone to build a society and country where all people move ahead together, inspired by the ideas of justice, equality and harmony.

**ARZOO/0854**

**SHUKLA MP-I 02.10.2025**

**PM - VIJAYDASHMI**

Prime Minister Narendra Modi has greeted the people on the occasion of Vijaya Dashami. In a social media post, Prime Minister said that the festival celebrates the triumph of good and righteousness over evil and falsehood. Mr Modi wished that courage, wisdom and devotion always guide the path of citizens.

**SHIVANG/ARZOO/0646**